

# క్యాంపస్ ఇంటర్వ్యూలో 10 మంది ఎంపిక

తేది:07.12.2022

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ప్లేస్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో మంగళవారం మరియు బుధవారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూలలో 10 మంది అభ్యర్థులు ఎంపికైనట్లు రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. రాజనీతి స్ట్రాటర్జిస్ వారిచే నిర్వహించిన ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో దాదాపు 40 మంది యుజి, పిజి విద్యార్థులు పాల్గొనగా అందులో 10 మంది ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన అభ్యర్థులను ఆయన అభినందించారు. అనంతరం రాజనీతి స్ట్రాటర్జిస్ కంపెనీ హెచ్ఆర్ అమరేష్ మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడైనా సర్వే చేయాల్సి వుంటుందని, రోజుకు కనీసం 50 నుండి 60 మందిని సర్వే చేయాల్సి వుంటుందన్నారు. నెలకు కనీసం రూ.25వేలు నుండి రూ.30 వేల వరకు సంపాదించుకోవచ్చని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు బైక్, మొబైల్ కలిగి వుండాలన్నారు. చివరి సెమిస్టర్ విద్యార్థులకు స్టైఫండ్‌తో కూడిన ఇంటర్న్‌షిప్ సదుపాయం కూడా కల్పించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డా.ఎం.సి.కేశవమూర్తి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**